ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 02.02.2025 సమయం 07.05 గంటలు

**ముఖ్యాంశాలు**

1. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు దేశ ఈశాన్య ప్రాంతానికి చెందిన ఆర్థికవేత్తల నుంచి సానుకూల స్పందన లభించింది.
2. ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు ప్రచారం రేపటితో ముగియనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు తమ యథాశక్తి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి.
3. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో నిన్న భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మరణించారు.
4. ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఈ సాయంత్రం జరిగే పురుషుల T20 క్రికెట్‌లో, ఐదవది చివరి అంతర్జాతీయ మ్యాచ్ లో భారత్ - ఇంగ్లాండ్‌తో తలపడతుంది.

.................................................

**MAHAKUMBH-ODOP**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న మహాకుంభమేళాలో -కళాకారులు తమ హస్తకళలు, కుటీర పరిశ్రమల ఉత్పత్తులను ప్రదర్శించేందుకు మహాకుంభమేళా ఒక గొప్పవేదికగా నిలిచింది. కళాకారుడు నితిన్ పాల్ మాట్లాడుతూ, ఒక జిల్లా ఒక ఉత్పత్తి పథకం తన సేంద్రీయ చెరకు వ్యాపారం వృద్ధి చెందడానికి సహాయపడిందని, ఇక్కడికి వచ్చిన ప్రజలు తన వద్ద ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారని తన సంతోషంగా చెప్పారు. మరో

హస్తకళాకారుడు, బ్రజేష్ కుమార్ మిశ్రా కూడా తన అనుభవాన్ని పంచుకున్నారు, ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి ఎగ్జిబిషన్‌కు వస్తున్న భక్తుల నుండి తనకు మంచి స్పందన లభిస్తోందని చెప్పారు. వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్ పథకం దేశంలోని ప్రతి జిల్లా నుండి స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26 వరకు కొనసాగుతుంది. .....NSD

**MEN'S CRICKET - IND VS ENG**

ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఈ సాయంత్రం జరిగే పురుషుల T20 క్రికెట్‌లో, ఐదవది చివరి అంతర్జాతీయ మ్యాచ్ లో భారత్ - ఇంగ్లాండ్‌తో తలపడతుంది. మ్యాచ్ రాత్రి 7:00 గంటలకు ప్రారంభం అవుతుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ ఇప్పటికే 3-1తో కైవసం చేసుకుంది. తొలి రెండు గేమ్‌లలో ఆతిథ్య జట్టు ఆధిపత్యం చూపించగా, మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం సాధించింది. నాలుగో టీ20లో సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో భారత్ ఘన విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. టీ20 సిరీస్ తర్వాత ఇంగ్లండ్ మూడు వన్డేల సిరీస్‌లో కూడా భారత్‌తో తలపడతుంది. గురువారం నుంచి సిరీస్ ప్రారంభం కానుండగా, మిగిలిన మ్యాచ్‌లు ఈ నెల 9, 12 తేదీల్లో జరగనున్నాయి. ......NSD

**NORTH EAST-BUDGET REACTION**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ కు దేశ ఈశాన్య ప్రాంతానికి చెందిన ఆర్థికవేత్తల నుండి సానుకూల స్పందన లభించింది. అస్సాం సెంట్రల్ యూనివర్సిటీ ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి, ప్రొఫెసర్ రితిక్ మజుందార్ - బడ్జెట్ మధ్యతరగతికి అనుకూలంగా ఉందని అన్నారు. తక్కువ ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు బడ్జెట్ లో అందించిన పన్ను మినహాయింపును అభినందించారు. ఈ బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించేందుకు గణనీయమైన చర్యలు ప్రవేశపెట్టారు. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని 7 లక్షల నుండి 12 లక్షల రూపాయలకు

పెంచడం ద్వారా పన్ను చెల్లింపుదారులకు ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అదనంగా, పన్ను భారాన్ని మరింత తగ్గించడానికి వివిధ స్లాబ్‌లలో పన్ను రేట్లు సర్దుబాటు చేశారు. ఈ మార్పులు - గృహ వినియోగం, పొదుపు, పెట్టుబడిని పెంచుతాయని భావిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్టార్టప్‌లు, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో పెట్టుబడిదారులు ఆవిష్కర్తలందరికీ ఏంజెల్ పన్ను రద్దు చేశారు. .....NSD

## SCHEMES :

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల్లోని ఐదు లక్షల మంది మహిళలకు తొలిసారిగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దేందుకు బడ్జెట్ లో కొత్త పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం కింద ప్రభుత్వం వచ్చే ఐదేళ్లలో రెండు కోట్ల రూపాయల వరకు టర్మ్ లోన్ లను అందిస్తుంది. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు బడ్జెట్లో ఇరవై వేల కోట్ల రూపాయలను కేటాయించనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. ఇందుకోసం ప్రధానమంత్రి రీసెర్చ్ ఫెలోషిప్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తారు. ఐఐటీలు, ఎన్ ఐ టీ లు IISC లలో సాంకేతిక పరిశోధనల కోసం రాబోయే ఐదేళ్లలో పది వేల ఫెలోషిప్ లను అందిస్తారు. .....NSD

## BUDGET – HIGHLIGHTS

బడ్జెట్ లో మరికొన్ని ముఖ్యాంశాలు – క్యాన్సర్, అధిక తీవ్రత ఉండే వ్యాధుల ఔషధాలతో సహా 36 ప్రాణ రక్షక ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ సుంకం నుండి పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. LED/LCD టీవీలు వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల కస్టమ్స్ సుంకాన్ని 5 శాతానికి తగ్గించారు. లిథియం – అయాన్ బ్యాటరీ, లీడ్, జింక్, కోబాల్ట్, పౌడర్ పేస్ట్, పన్నెండు ఇతర ఖనిజాల స్క్రాప్ ల బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ తయారీకి చెందిన 35 అదనపు వస్తువును, మొబైల్ ఫోన్ బ్యాటరీకి చెందిన 28 అదనపు వస్తువులను కస్టమ్స్ సుంకం నుండి మినహాయించారు. గిగ్ కార్మికులకు సామాజిక భద్రతా పథకాన్ని ప్రకటించారు. ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలకు బ్రాడ్ బ్యాండ్ సౌకర్యం లభిస్తుంది.

విద్యార్థులకు వారి భాషలో సబ్జెక్టులను అర్థం చేసుకోవడానికి భారతీయ భాషా పుస్తక్ పథకాన్ని అమలు చేస్తారు. .....NSD

**CHHATTISGARH-MAOISTS**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో నిన్న భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మరణించారు. జిల్లా రిజర్వ్ గార్డ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ దళం (CRPF), దాని అనుబంధ కోబ్రా దళం, ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌తో కూడిన భద్రతా బలగాల సంయుక్త బృందం - గంగలూరు ప్రాంతంలో మావోయిస్టుల ఉనికి పై ఇంటెలిజెన్స్ ఇచ్చిన ఖచ్చితమైన సమాచారంతో నక్సలైట్ వ్యతిరేక చర్యను చేపట్టింది. దీంతో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఎన్‌కౌంటర్ అనంతరం ఘటనా స్థలం నుంచి ఎనిమిది మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఘటనా స్థలం నుంచి మందుగుండు సామాగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. కడపటి సమాచారం అందేసరికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ..........NSD

**FUR REV DELHI POLLS-HOME VOTING**

ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో 70 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 85 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వికలాంగులు, సీనియర్ సిటిజన్లకు హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని కల్పిస్తున్నారు. ఇంటి ఓటింగ్ సౌకర్యం కింద నమోదైన మొత్తం ఓటర్లలో 92 శాతం మంది గత నెల 31 నాటికి విజయవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఢిల్లీ ఎన్నికల ప్రధాన అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 5 వేల 982 మంది సీనియర్ సిటిజన్లు, 998 మంది వికలాంగులు ఉన్నారు. జిల్లా పశ్చిమ ప్రాంతంలో అత్యధికంగా 94 శాతం ఇంటి ఓటింగ్ నమోదైంది. పెరిగిన ఇంటి-ఓటింగ్ శాతం - ఓటరు అవగాహన, ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తోందని తెలుస్తుంది. హోం ఓటింగ్ జనవరి 24న ప్రారంభమైంది.

సాధారణ ఓటింగ్ ప్రారంభం కావడానికి ఒక రోజు ముందు మంగళవారం వరకు ఇది అందుబాటులో ఉంటుంది. ..........NSD

**MORN DELHI CAMPAIGNING**

ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు ప్రచారం రేపటితో ముగియనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు తమ యథాశక్తి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. 70 మంది సభ్యుల ఢిల్లీ అసెంబ్లీకి బుధవారం ఎన్నికలు జరగనుండగా, ఈ నెల 8న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. వివిధ పార్టీల అగ్రనేతలు తమ అభ్యర్థులకు మద్దతుగా ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహిస్తున్నారు. బీజేపీ సీనియర్ నేత, ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు మధ్యాహ్నం ఆర్కే పురంలో బహిరంగ సభలో ప్రసంగిస్తారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ - రాజిందర్ నగర్, చాందినీ చౌక్, లక్ష్మీ నగర్‌లలో ర్యాలీలు నిర్వహిస్తారు. బీజేపీ సీనియర్ నేత, హోంమంత్రి అమిత్ షా నిన్న ఢిల్లీలో పలు ర్యాలీలు నిర్వహించారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా నిన్న ద్వారకలో ప్రచారం చేశారు.

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా - చాందినీ చౌక్‌లో ఎన్నికల ర్యాలీని నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్‌పై ఆప్ నాయకుడు అరవింద్ కేజ్రీవాల్ చేసిన అవినీతి ఆరోపణలు రుజువు కాలేదని విమర్శించారు. స్వప్రయోజనాల కోసమే బీజేపీ - విభజన రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆమె ఆరోపించారు. AAP నాయకుడు అరవింద్ కేజ్రీవాల్ - పలు బహిరంగ సభల్లో ఉద్దేశించి ప్రసంగించారు. ........NSD